# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

## ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా




కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె . సాబీర్ పాషా . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు దృష్టి సారించాలని సూచించారు. యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజాన్ని భావితరాలకు అందిస్తాం

## -జాతీయవాదం మా నినాదం..సమైఖ్యత మా లక్ష్యం..

## -డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా..

## -పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సంపత్ నియామకం. .





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క .నీరజ్(ఎన్ 45 న్యూస్):భావితరాలకు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించే బాద్యతను తమ యూనియన్ స్వీకరించిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా తెలిపారు. రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ ఆద్వర్యంలో జిల్లాకేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, జాతీయవాద నినాదంతో జర్నలిస్టులను సమైఖ్యపరచడమే లక్ష్యంగా డబ్ల్యూజేఐ ముందుకు వెళుతోందన్నారు. అనేక యేళు ్ళగా జర్నలిజాన్ని వామపక్ష నేతలు తమ గుప్పిట్లో బందించారన్న ఆయన, క్రమంగా ఆ కబంద హస్తాల నుండి విముక్తిని పొందుతోందని, ఇది మంచి పరిణామమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వామపక్ష జర్నలిజం వలన జర్నలిస్టులకు గానీ, సమాజానికి గానీ పెద్దగా ప్రయోజనం లేదని, దీన్ని గ్రహించిన అనేకమంది వర్కింగ్ జర్నలిస్టు డబ్ల్యూజేఐలో చేరుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందిననాడే అసలైన అభివృద్ధి జరిగినట్లని పేర్కొన్న ఆయన, చివరి జర్నలిస్టుకు సైతం ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని రజ్జాభయ్య స్పష్టం చేశారు.

**జిల్లా అధ్యక్షుడిగా సంపత్..**సమావేశం అనంతరం రజ్జాభయ్యా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎర్రోజు వేణుగోపాల్, అధ్యక్షుడిగా జంగ సంపత్, ప్రధాన కార్యదర్శిగా రేబెల్లి విజయభాస్కర్, కోశాధికారిగా తంగల్లపల్లి మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా రేవెల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్, సహాయ కార్యదర్శులుగా పిట్టల స్వరూపారాణి, కార్యవర్గ సభ్యులుగా మథని క్రిష్ణ, పూసాల వెంకటేష్, పెర్క నీరజ్ ఎన్నికయ్యారు.

# ఐఎన్ టీఎస్ఓ సెకండ్ లెవెల్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల హవా.

## -అర్జున అవార్డు గ్రహీత, జీవంజి దీప్తి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం.



మహబూబాబాద్, ఎన్ 45 న్యూస్ - మహబూబాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో అర్జున అవార్డు గ్రహీత జీవంజి దీప్తి మాట్లడుతూ విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యం పెట్టుకొని ప్రయత్నం చేస్తే ప్రతి ఒక్కరూ విజయం సాధించవచ్చని, స్ఫూర్తి ప్రదాత లను ఆదర్శంగా తీసుకొని శ్రమ చేయాలని సూచించారు...స్థానిక  కృష్ణ కాలనీలోని శ్రీ



చైతన్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ లో 342 మంది విద్యార్థులు. ఉత్తీర్ణత సాధించి, ఘనమైన విజయాన్ని అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్  దాసరి మధు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి మాసంలో జరిగిన సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కి 542 మంది విద్యార్థులు పాఠశాల నుంచి హాజరవగా అందులో 342 మంది సెకండ్ లెవెల్ లో అర్హత సాధించగా, అందులో ఒక మెగా గ్రాండ్ ప్రైజ్ లెనోవో లాప్టాప్ ప్రణవ్ మలానీ,ఆల్ ఇండియా ఫస్ట్ ప్రైజ్ ఒకటి, ఆల్ ఇండియా సెకండ్ ప్రైస్ విద్యార్థులు ప్రణవి,మూడవ బహుమతి తీక్షన్ తేజ్, హాసిని ఇద్దరు విద్యార్థులు,నాలుగవ బహుమతి ఒకరు రిషిత, ఐదవ బహుమతి మిరియాల స్నేహిత, దాసరి మహేష్ చంద్ర ముగ్గురు విద్యార్థులు సాధించగా,కన్సోలేషన్ ప్రైజులు 103, స్పెషల్ ప్రైజులు 8 మందికి, మరియు 221 మందికి గోల్డ్ మెడల్స్ సాధించి మహబూబాబాద్ చరిత్రలోనే అద్భుతమైన ఘట్టాన్ని ఆవిష్కరించారని పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు తెలియజేశారు.ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా ఆశీర్వదించి ప్రశంస పత్రాలను అందజేసి వారిని ఉత్సాహపరిచారు. శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థిని విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య,డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, పార్వతి,కృష్ణ గౌతమి,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, ప్రైమరీ ఇంచార్జ్ సుస్మిత,ఏవో సుధాకర్,పిఈటీ యాకన్న, ఒలింపియాడ్ ఇన్చార్జిలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభయ హస్తం కాదు ప్రజల పాలిట  భస్మాసుర హస్తం.

## -మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.








బయ్యారం, ఎన్ 45 న్యూస్ -బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు.మంగళవారం నామాలపాడు గ్రామపంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే  హరిప్రియ కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025,జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాలపాడు లోని 115 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి, మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ త్వరలో శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు.పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు,గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు.అంతేకాకుండా ఈ యొక్క గ్రామపంచాయతీని దత్తత తీసుకుంటానని చెప్పిన ఎంఎల్ఏ కోరం కనకయ్య  పూర్తిగా ఆదివాసులను మోసగించారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన మంజూరు పత్రంలో మంజూరు పత్రం మంజూరైన 30 రోజులలో ఇంటిని పూర్తి చేయాలని మార్గదర్శకాలు ఇచ్చి నేటికీ 90 రోజులు పూర్తవుతున్న కూడా వాటిని కార్యరూపం దాల్చక పోవడం అనేది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటింట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు.అంతేకాకుండా ఈ గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,బానోత్ మురళీకృష్ణ,శరత్ బాబు,ఏనుగుల ఐలయ్య,వజ్జ భద్రయ్య,పొడుగు సుగుణ,బాణోత్ లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్,వీరన్న,ఇర్ప మమత, జగన్,తెల్లం వెంకన్న,బండమీది సంపత్,తొట్టి అనిల్,రాజేష్,రామన్న,,దేవోకి,నవీన్,మహేష్,వికాస్ రేఖన్న, వెంకట్రాంపురం సోషల్ మీడియా భూక్య రేవంత్ నాయక్, పందుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




ఇల్లందుఎన్ 45 న్యూస్ - అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురిని సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గారు పంపిణీ చేశారు నియోజకవర్గంలోని 108 లబ్ధిదారులకు 34.5 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కుల ద్వారా అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏట వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతని అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరికంతో బాధపడుతూ..




అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుంది అన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు బ్యాంకులో వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎదలపల్లి అనసూయ , దమ్మలపాటి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్ పాయం కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచులు పాయం లలిత, కల్తీ పద్మ, తాటి చుక్కమ్మ, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, డి శివకుమార్, సుదర్శన్ కోరి, యువజన నాయకులు ఈసం లక్ష్మణ్, ఉల్లి%శీ%గ సతీష్, పట్టణ మండల నాయకులు, 24 వ వార్డుల నాయకులు, మహిళా కమిటీ, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సీనియర్ నేత స్వర్గీయ సిద్దయ్యకు ఘన నివాళులు







ఇల్లందుఎన్ 45 న్యూస్ - ఇల్లందు పట్టణం, సత్యనారాయణపురం నివాసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కోరం కనకయ్య అభిమాని గోనెల సిద్దయ్య హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు , కోరం కనకయ్య వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి, కుటుంబానికి అండగా నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎర్రసంగి వెంకన్న మాజీ కౌన్సిలర్ వార రవి, దొడ్డ డానియల్, పూణెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, డి శివకుమార్, సైదా మియా, అఫ్రీద్, సత్యనారాయణపురం ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు